## 261 ఐక్యత

రా - ఖరహర ప్రియ (చాయ: తన యత్రముములకు) తా - ఆది

సమకూర్చుము తండ్రి - క్రైస్తవ - సభలో నైక్యతను - ద్వరలోc = దమ ప్రియ కొమరుcడు - శ్రమలకుc బూర్వం - బమితాసక్తితో - నడిగిన విధ మున ॥సమ॥

1. దేశము రక్షణకై - తండ్రి - దేవుని మహిమార్థం - నిజముగ = వాసిగc గూర్పను - భాసుర ఐక్యం - బాశతో నిన్నిటు - నడుగుచునుండcగ ॥సమ॥
2. యేసుని నామమున్ - మమ్ముల - నేకముజేయు మిcకc - దండ్రి = నీ సిలువను జూ - చుచు మే మిలలో - వాసిగc బ్రేమతో - వర్ధిల్లుటకై ॥సమ॥

- సరెళ్ల సమూయేలు సుబ్బయ్య

## 262 క్రైస్తవ సంఘ బాధ్యతలు

రా - ఆహిరి (చాయ: యేసువంటి ప్రియ బంధుడు) తా - ఆది

ప్రభుక్రీస్తు యేసు ప్రేమించె సంఘమును - పరిమళ వాసనగానుండ= ప్రభువు చిత్తమును పరిగణించుటయె - సంఘము నీ బాధ్యతగాదా! ॥ప్రభు॥

1. దేవుడిచ్చు బహుమానమె బిడ్డలు - గర్భఫలమె మన కిడు స్వాస్థ్యం ఇంపుగ ప్రతిష్ఠింపను వారిని - సంఘమ - నీ బాధ్యతగాదా? ॥ప్రభు॥
2. యువకులు రేపటి సంఘము నందున - నాయుకు లౌదురు నయముగను పావనులుగ నిలcc జేయను వారిని - సంఘము - నీ బాధ్యత గాదా? ॥ప్రభు॥
3. బాప్తిస్మమును కృపా ప్రసాదములు - ప్రభు వెంచెను పరిశుద్ధముగ = ఘనముగ వాటిని గైకొన నిరతము - సంఘము - నీ బాధ్యతగాదా! ॥ప్రభు॥
4. దేవుడు జతపర్చిన దాంపత్యము - భావములర బంధుత్వములున్ = సవ్యంబుగ సరి జేయcగ వాటిని - సంఘ మ - నీ బాధ్యతగాదా? ॥ప్రభు॥



5. పామర జనములు ప్రభు నెఱుంగక - పెడ మార్గంబుల దిరుగగను = మానుగ రక్షణ మార్గము జూపుట - సంఘ మ - నీ బాధ్యతగాదా? ॥ప్రభు॥
6. క్రైస్తవ దాతృత్వము నందెదుగుట - కర్తను కీర్తించుట యౌను = దశమ భాగములు దాత కొసంగను - సంఘ మ - నీ బాధ్యత గాదా? ॥ప్రభు॥

- ఎం.ఎల్. మోజెస్

## 263 క్రీస్తు సంఘమునకు శిరస్సు

రా - బేహాగ్ తా - ఆది

సంఘ శిరసై వెలయు ప్రభువా - సత్యకృప సంపూర్ణ ప్రభావా = సర్వ క్రైస్తవ సంఘ మహి మా - స్తోత్రగీతల్ స్వీకరింపుమా ॥సంఘ॥

1. సంఘ యస్థిభారము వీవే - సంఘ జీవాధారము నీవే = సర్వ జనరక్షణము నీవే - సర్వలోక నిరీక్షణ నీవే ॥సంఘ॥
2. తరణి చుట్టు తారాగ్రహములు - పరివృత్తంబై తిరుగు రీతిని = తల యె క్రీస్తయి తనువే భక్తులై - తగిన సఖ్యత నైక్యత నుందురు ॥సంఘ॥
3. నూతనాత్మ నూతన జన్మ - నీతి సేవా నిరతియు గలిగి = నిత్య మాతనియందు నిలచి - నెగడు వారే నిజక్రైస్తవులు ॥సంఘ॥
4. ఆత్మశుద్ధి - అనుపమబుద్ధి అమలవర్తన మనిశము గలిగి = ఆత్మఫలములు జూపగ నేర్చిన -యను భవంబే క్రైస్తవంబు ॥సంఘ॥
5. విశ్వసింతుము నిన్నే మేము - విమల జీవ ప్రదాయకుండ = వరుడనీవై వరదుడ వీవై - విశ్వ భారతి నుద్ధరింపుమా ॥సంఘ॥

- చెట్టి భానుమూర్తి

## 264 *The Church's one foundation*

1 ఈ సంఘం పునాది
క్రీస్తే సాధీశుcడే
దక్కించె యేసు దీని
వాక్కాపుల్ రెట్టించే

పై నుండి వచ్చి యేసు
పెండ్లాడె నీమెనే
కోరుచు రక్త మిచ్చి
కొనె నీ కన్యనే